SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 256 ఎడిటర్ : విక్రం కుమార్ ఆదివారం 25, మే 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5

## ప్రభుత్వమంటే మీకు కృతజ్ఞత లేదా?

- ఇక వ్యక్తిగత చర్చలకు తావు లేదు
- సమగ్ర విధానంతో సినీ పరిశ్రమ అభివృద్ధి
- ఎక్కువ మందికి అవకాశం కల్పిస్తేనే మేలు
- సంబంధిత విభాగాలతోనే చర్చలు
- సినిమా హాళ్లలో సౌకర్యాలపై దృష్టి
- రిటర్న్ గిఫ్ట్‌కు ధన్యవాదాలు
- ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కార్యాలయం ప్రకటన

2లో





## తెలంగాణ రైజింగ్‌కు
# ఎన్ని నిధులైనా ఇస్తాం

- రాష్ట్రంలో సంక్షేమం, సుపరిపాలనకు ప్రాధాన్యం ఇస్తున్నాం

2028కి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

హైదరాబాద్‌ను 'డేటా సెంటర్ హబ్'గా మారుస్తాం

వికసిత భారత్ లక్ష్యాల సాధనకే 'తెలంగాణ రైజింగ్-2047' విజన్

నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో

## పాలిసెట్‌లో
# 81.88% మంది పాస్

- టాపర్లలో అమ్మాయిలే అధికం
- ఈసారి కొత్తగా రెండు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు

**మే 24, సమయం న్యూస్, హైదరాబాద్:** హైదరాబాద్: పాలిసెట్‌లో 81.88 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 98,858 మంది పరీక్ష రాయగా వారిలో 80,949 మంది కనీస మార్కులు సాధించి కౌన్సెలింగ్‌కు అర్హత సాధించారు. పాలిసెట్ 2025 ఫలితాలను శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి (ఎస్‌బీటెట్) కార్యదర్శి బి.శ్రీనివాస్ తదితరులు విడుదల చేశారు. ఎంపీసీ విభాగంలో 80,949

తరువాయి 2లో



## అందాల పోటీల నుంచి
# వైదొలగిన మిస్ ఇంగ్లాండ్



- ఇవేం పోటీలంటూ నిర్వాహకులపై సంచలన ఆరోపణలు
- పురుష స్పాన్సర్ల ముందు కోతుల మాదిరి ఆడిస్తున్నారని వ్యాఖ్యలు
- బ్రిటిష్ మీడియా కథనాలను ఖండించిన మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ఉగ్రరూతలూగించిన అందగత్తెలు

హైదరాబాద్: 'హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలనడంతో ఎంతో ఒత్తిడికి గురయ్యా' అంటూ మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణపై గౌరవం పెరిగిందని, అతిథ్యం బాగుందని మెచ్చుకుంటూనే మేం పోటీలకు వచ్చామో, దేనికొచ్చామో అర్థం కాలేదు.. ఇవేం పోటీలని

తరువాయి 2లో

## రేషన్ తీసుకోవడం లేదు..
# కార్డుదారులేమయ్యారు?

- సన్నబియ్యానికి ముందుకు రాని వారు 1,62,773 మంది
- జిల్లాల వారీగా కొనసాగుతున్న విచారణ
- ఇప్పటికే 6 వేలకు పైగా కార్డులు అనర్హమైనవిగా గుర్తింపు



2లో

## శునకాలు..
# క్యాన్సర్ పసిగట్టేస్తాయ్!



- బెంగళూరుకు చెందిన అంకుర సంస్థ కృషి ఫలితం
- ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌తో వ్యాధి నిర్ధారణ
- కర్ణాటకలో 6 ఆసుపత్రుల్లో అందుబాటులో పరీక్షలు

**మే 24, సమయం న్యూస్, బెంగళూరు:** వాసనతోనే బాంబులు, మాదకద్రవ్యాలను పసిగట్టే సామర్థ్యం శునకాల సొంతం. ఈ సామర్థ్యాన్నే వైద్యరంగం అందిపుచ్చుకుంటోంది. వాటి ఆఘ్రాణశక్తితో 28 రకాల వ్యాధులను గుర్తించగలవని ఇప్పటికే వైద్య అధ్యయనాలు నిరూపించాయి. దీంతో బెంగళూరుకు చెందిన 'డాగ్‌నోసిస్' అనే అంకుర సంస్థ 98% కచ్చితత్వంతో క్యాన్సర్లనూ గుర్తించేలా శునకాలకు శిక్షణ ఇస్తోంది. మనిషి శ్వాసను బట్టి క్యాన్సర్ ఉందా? లేదా? అని తేల్చే మల్టీ క్యాన్సర్ ఎర్లీ డిటెక్షన్ (ఎంసీఈడీ) అనే విధానాన్ని ఆ సంస్థ నిపుణులు కనుగొన్నారు. ఇందులో బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ)డాగ్‌సెన్స్ అనే పరికరం, 'డాగోస్' అనే సాఫ్ట్‌వేర్, న్యూ మెషీన్ లెర్నింగ్

తరువాయి 2లో



## సీఎం పదవికి
### రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి

- ఈడీ ఛార్జిషీట్‌లో ఆయన పేరు ఉండడం రాష్ట్రానికే అవమానం
- గవర్నర్‌ను కలిసి ప్రాసిక్యూట్ చేయాలని అడుగుతాం: కేటీఆర్
- పార్టీ విషయాలు అంతర్గతంగానే మాట్లాడాలని వ్యాఖ్య

**మే 24, సమయం న్యూస్ :** హైదరాబాద్: నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసుతో సంబంధమున్న 'యంగ్ ఇండియన్' కంపెనీ నిధుల వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీట్ నమోదు చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని భారాస రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు

తరువాయి 2లో

# ముందే పలకరించిన 'నైరుతి'

- కేరళను తాకిన రుతుపవనాలు
- రాష్ట్రానికి భారీ వర్ష సూచన

**మే 24, సమయం న్యూస్, విశాఖపట్నం:** రైతులకు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) చల్లని కబురు అందించింది. వ్యవసాయానికి ఊతమిచ్చే నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందే కేరళను తాకినట్లు ప్రకటించింది. ఇదే సమయంలో లక్షద్వీప్‌తో పాటు కేరళ, కర్ణాటక, తమిళనాడు, మిజోరం రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలకూ రుతుపవనాలు విస్తరించాయి. కేరళలోని పలు ప్రాంతాల్లో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. పశ్చిమ గాలులు, అవుట్ గోయింగ్ లాంగ్‌వేవ్ రేడియేషన్ (ఓఎల్ఆర్) తదితరాలను పరిగణనలోకి తీసుకుని నైరుతి ప్రవేశించినట్లు ఐఎండీ ప్రకటించింది. ఈసారి నైరుతిలో సాధారణంకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని తెలిపింది.

తరువాయి 2లో



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# తెలంగాణ రైజింగ్‌కు చేయూతనివ్వండి

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి 'తెలంగాణ రైజింగ్' పేరుతో తాము చేపట్టిన కార్యక్రమాలకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మన దేశం రాష్ట్రాల సమాఖ్య అని... కేంద్రం సహాయ, సహకారాలు లేకుండా రాష్ట్రాల ప్రగతి సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో పేదల సంక్షేమం, సమగ్ర నూతన విధానాల రూపకల్పన, అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక, సుపరిపాలన లక్ష్యాల సాధనకు అత్యధిక ప్రాధాన్యమిస్తామని తెలిపారు. వికసిత భారత్ లక్ష్యసాధనలో తెలంగాణ మొదటి వరుసలో నిలుస్తుందని మాట ఇస్తున్నామన్నారు. శనివారం ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. "సంక్షేమం, సుపరిపాలనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. 2047 నాటికి మన దేశాన్ని సూపర్‌పవర్‌గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పం స్వాగతించదగినది. కేంద్ర ప్రభుత్వ 'వికసిత భారత్' ప్రణాళిక అభినందనీయం. అదే స్ఫూర్తితో మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పేరిట విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం" అని వెల్లడించారు. సీఎం ఇంకా ఏమన్నారంటే... "మన దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఆర్థిక, పాలనాపరమైన ప్రాధాన్యాలపై చర్చించేందుకు ఇక్కడ సమావేశమయ్యాం. ఈ రోజు మనం చేసే చర్చలు దేశ అభివృద్ధి, సంక్షేమంపై దీర్ఘకాల ప్రభావం చూపుతాయి. మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధిలో 2047 నాటికి హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టాలనే లక్ష్యంతో తొలి అడుగుగా గత ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్‌లలో పర్యటించి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించాం. మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టులు ప్రస్తుతం ప్రణాళిక దశలో ఉన్నాయి. హైదరాబాద్‌ను డేటా సెంటర్ల హబ్‌గా మారుస్తాం. విద్య, వైద్యంలో నాణ్యమైన సేవలందించేందుకు కృషి చేస్తున్నాం.

* **ఉగ్రవాదంపై పోరుకు సంపూర్ణ మద్దతు**

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు ప్రధాని మోదీకి, సైన్యానికి అభినందనలు. ఉగ్రవాదంపై పోరులో భాగంగా సాయుధ దళాలు చేపట్టే ప్రతీ చర్యకు మా సంపూర్ణ మద్దతు ఉంటుంది. 1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో దేశానికి చిరస్మరణీయ విజయం అందించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దృఢ నాయకత్వాన్ని ఈ సమయంలో గుర్తు చేసుకోవడం సముచితం.

**ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ**

ట్రిలియన్ డాలర్ల 'స్థూల జాతీయోత్పత్తి'(జీఎస్‌డీపీ) సాధించే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నా. రానున్న 15 ఏళ్లలో ఇది సాధ్యమవుతుందని నిపుణుల అంచనా. అయితే, పదేళ్లలోపే లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్పంతో తెలంగాణ ఉంది. గత మూడు దశాబ్దాలుగా తెలంగాణ ప్రాంత అభివృద్ధి దేశంలోనే అత్యంత వేగంగా ఉంది. ప్రతి ఆరేళ్లకు ఒకసారి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని రెట్టింపు చేసే సామర్థ్యాన్ని స్థిరంగా కొనసాగించాం. ఇదే ఊపుతో ప్రస్తుత దశాబ్దంలోనే తెలంగాణ జీఎస్‌డీపీని ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళతాం.

* **మహిళా సాధికారికతకు కట్టుబడి ఉన్నాం**

మహిళా సాధికారికత... ఆర్థికాభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయంతో ముడిపడింది. మహిళా సంఘాలకు పెట్టుబడులు సమకూరిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలంగాణ దృఢంగా విశ్వసిస్తోంది. అందుకే 'ఇందిరా మహిళా శక్తి మిషన్'ను ప్రారంభించాం. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల్లో ప్రస్తుతం 66 లక్షల మంది సభ్యులుండగా కోటికి పెంచడానికి కృషి చేస్తున్నాం. ఈ సంఘాలకు వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లను కేటాయించాం. వారి ద్వారా 600 బస్సులను రాష్ట్ర ఆర్టీసీకి లీజుకు ఇప్పిస్తున్నాం. పెట్రోల్ పంపు డీలర్‌షిప్‌లను కేటాయిస్తున్నాం. హైదరాబాద్ శిల్పారామంలోని నైట్ బజార్‌లో 106 మహిళా శక్తిబజార్లను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించాం. ఈ క్రమంలో ఇప్పటివరకు రూ.510 కోట్ల విలువైన 27,303 పనులు పూర్తయ్యాయి.

**యువత నైపుణ్యాభివృద్ధికి బాటలు**

యువతలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుచేశాం. ప్రపంచ స్థాయి క్రీడాకారుల తయారీ ధ్యేయంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేస్తున్న స్పోర్ట్స్ హబ్‌లో 12 ప్రత్యేక క్రీడా అకాడమీలు క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ అందిస్తాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు మద్దతుగా 'రాజీవ్ గాంధీ సివిల్ సర్వీసెస్ అభయహస్తం' ప్రారంభించాం. వెనుకబడిన వర్గాల యువతకు స్వయం ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభించాం.

**ఏడాదిలో 60 వేల ఉద్యోగాల భర్తీ**

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్క సంవత్సరంలోనే 60 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ప్రైవేట్ రంగంలో మరో లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చాయి. భవిష్యత్తు అవసరాలను తీర్చేలా శ్రామికశక్తి రూపకల్పనకు బలమైన వ్యవస్థను నిర్మిస్తున్నాం. అలాగే యువతీ యువకులను పారిశ్రామికవేత్తలుగా, ఆవిష్కర్తలుగా, నాయకులుగా తీర్చిదిద్దుతున్నాం.

# సీఎం పదవికి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

రుణసాయం అందిస్తామని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ) సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. "చదువుకున్న నిరుద్యోగ యువత మేధస్సును వ్యాపార.. ఉత్పత్తి రంగాల్లో వినియోగించి.. జీడీపీ వృద్ధికి ఊతమిలా రాజీవ్ యువ వికాస పథకం చేపట్టాం. గతంలో యువతకు స్వయంఉపాధి రుణాలకు 70 శాతం రుణం, 30 శాతం సబ్సిడీ ఉండేది. ఇప్పుడది రివర్స్ (30 శాతం రుణం, 70 శాతం సబ్సిడీ) అయింది. రూ.8 లక్షల కోట్ల వార్షిక రుణ ప్రణాళికలో రాజీవ్ యువ వికాసం పథకం వాటా 0.2 శాతం మాత్రమే. గిరిజనుల అభ్యున్నతి కోసం రూ.12,600 కోట్లతో ఇందిరా సౌరగిరి జలవికాసం ప్రారంభించాం. ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకులు ఉదారంగా రుణాలివ్వాలి. రాష్ట్రంలో మానవ వనరుల అభివృద్ధికి స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి శాసనసభ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం" అని భట్టి తెలిపారు.

**వ్యవసాయ రంగానికి రూ.1,62,946 కోట్ల రుణసాయం**

రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 202526 ఆర్థిక సంవత్సరంలో రూ.1,62,946కోట్ల మేరకు రుణసాయం అందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఎస్‌ఎల్‌బీసీ తెలిపింది. 202425 లక్ష్యం కంటే ఇది 7.16 శాతం ఎక్కువని వెల్లడించింది. పంట రుణాల కింద నిరుటికంటే 3.4 శాతం ఎక్కువగా రూ.93,884కోట్లు, దీర్ఘకాలిక రుణాల కింద రూ.45,659 కోట్లు (గతేడాదికంటే 38.96 శాతం ఎక్కువ), వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.7251 కోట్లు (నిరుటికంటే 19.96 శాతం ఎక్కువ) రుణసాయం అందిస్తామని తెలిపింది. గురువారం హైదరాబాద్‌లో 45వ త్రైమాసిక నివేదికను విడుదల చేసింది.

* తెలంగాణ 202425లో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ.60,477 కోట్లు పెరిగి, మొత్తం డిపాజిట్లు రూ.8,40,430 కోట్లకు చేరుకున్నాయి. అన్ని బ్యాంకుల్లో అప్పులు రూ.10,81,361 కోట్లుగా నమోదయ్యాయి.
* 202425లో బ్యాంకులు రూ.73,105 కోట్ల స్వల్పకాలిక ఉత్పత్తి రుణాలను పంపిణీ చేసి, వార్షిక లక్ష్యాల్లో 80.52% సాధించాయి.
* వ్యవసాయ అనుబంధ, వ్యవసాయ మౌలిక సదుపాయాలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు పెట్టుబడి రుణంగా రూ.64,241 కోట్లను పంపిణీ(104.87%) చేశాయి.
* 202425లో ప్రాధాన్యరంగం కింద బ్యాంకులు రూ.580కోట్ల విద్యారుణాలు, రూ.3,433 కోట్ల గృహరుణాలు ఇచ్చాయి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ.1,21,343 కోట్లు పంపిణీ (93.60%)చేశాయి.
* ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద రూ.13,472 కోట్లు మంజూరు చేసి 97.37% లక్ష్యాన్ని సాధించాయి" అని ఎస్‌ఎల్‌బీసీ నివేదిక వెల్లడించింది.

# అందాల పోటీల నుంచి వైదొలగిన మిస్ ఇంగ్లాండ్

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. ప్రపంచ సుందరి 2025 పోటీల నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన ఆమె ఇంగ్లాండ్ చేరిన తర్వాత చేసిన ఈ వ్యాఖ్యల్ని బ్రిటిష్ మీడియా ప్రచురించింది. ఈ కథనాలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ఖండించారు. ఆ వాదనలు నిరాధారమైనవని పేర్కొన్నారు. ఆమె వ్యాఖ్యలను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ సైతం తోసిపుచ్చారు. గత వారం వ్యక్తిగత కారణాలతో పోటీ నుంచి తప్పుకొన్నానని పేర్కొన్న మిల్లా మాగీ తాజాగా బ్రిటిష్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. 'బ్యూటీ విత్ ఏ పర్పస్' అనే మిస్ వరల్డ్ నినాదం బాగానే ఉన్నా పోటీ పాతగా ఉంది. పోటీదారులు అల్పాహారం సమయంతోసహా అన్ని వేళల్లో మేకప్, బాల్ గౌన్లు ధరించాలన్నారు. సాయంత్రం కార్యక్రమాల్లో టేబుళ్లపై పురుష స్పాన్సర్లు, అతిథులు అంటూ నలుగుర్ని, మాలో ఇద్దర్ని కేటాయించి అలరించాలన్నారు. వారిని సంతోషపెట్టడానికి ప్రదర్శన ఇచ్చే కోతుల్లా కూర్చోవడానికి అక్కడ ఉన్నామనే భావన కలిగింది. పోటీ అంటే విరక్తి కలిగేలా చేశారు. విలువలు లేని చోట మనసు చంపుకొని ఉండలేనని నాకు నేనే పోటీల నుంచి తప్పుకొంటున్నా' అని కంటతడి పెడుతూ చేసిన వ్యాఖ్యల వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. 74 సంవత్సరాల మిస్ వరల్డ్ చరిత్రలో పోటీల నుంచి అర్ధాంతరంగా వైదొలగడం ఇదే మొదటిసారి అని యూకే మీడియా తెలిపింది.

**ఆమె పాల్గొన్నది ఒక్క డిన్నర్‌లోనే: జయేశ్**

మిల్లా మాగీ వ్యాఖ్యలు నిరాధారమైనవని పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. ఆమె మాట్లాడినట్లుగా ఎక్కడా జరగలేదన్నారు. 'తన తల్లి ఆరోగ్యం బాగోలేదని.. స్పోర్ట్స్ ఛాలెంజ్ ఫైనల్ జరిగిన మరుసటి రోజు ఇంగ్లాండ్ వెళ్లిపోయారు. అంతకుముందు ఆమె ఒకే ఒక డిన్నర్‌కు హాజరయ్యారు. చౌమహల్లా ప్యాలెస్‌లో ప్రభుత్వం ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఎంపిక చేసి ఆహ్వానించిన అతిథులు 300 మంది పాల్గొన్నారు. ప్రతి టేబుల్‌పై పురుషులు, మహిళా అతిథులు ఉన్నారు. ఆమెను తప్పుగా చూడటం, ప్రవర్తించడం వంటి పరిస్థితే లేదు. ఆమెతోపాటు ఉన్న ఇతర మిస్ వరల్డ్ పోటీదారులనూ విచారించాం. అలాంటి తప్పుడు ప్రవర్తన ఎక్కడా జరగలేదు' అని తెలిపారని జయేశ్‌రంజన్ అన్నారు.

# శునకాలు.. క్యాన్సర్ పసిగట్టేస్తాయ్!

(మొదటిపేజీ తరువాయి)

మోడల్స్ ఉన్నాయి.

* పరీక్ష చేయించుకునే వ్యక్తి ప్రత్యేకంగా తయారుచేసిన మాస్కును 10 నిమిషాల పాటు పెట్టుకోవాలి.
* ఆ మాస్క్‌ను ప్రత్యేకమైన కిట్‌లో పెట్టి ల్యాబ్‌కు తరలిస్తారు.
* ఇతర వాసనలేవీ మాస్కుకు పట్టకుండా దాన్ని జాగ్రత్తగా బయో మెడికల్ డిటెక్షన్ కౌంటర్ వద్ద ఉంచుతారు.
* శిక్షణ పొందిన, బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ)డాగ్‌సెన్స్ ధరించిన శునకం ఆ మాస్క్‌ను వాసన చూస్తుంది.
* అప్పుడు దాని మెదడులో జరిగే స్పందనలను ఈఈజీ అనే పరికరం నమోదు చేస్తుంది.
* ఈ డేటాను న్యూ మెషీన్ లెర్నింగ్ మోడల్స్, రియల్ టైమ్ సాంకేతికతతో కూడిన 'డాగోస్' అనే సాఫ్ట్‌వేర్‌తో నిపుణులు విశ్లేషించి.. క్యాన్సర్ ఉందో లేదో ఓ నిర్ధారణకు వస్తారు.

**ఇలా 10 రకాల క్యాన్సర్లను గుర్తించే వీలుంది.**

క్యాన్సర్‌ను నాలుగో దశలో గుర్తించడం వల్ల 90% మంది బాధితులకు వైద్యం అందించినా ఫలితం ఉండటం లేదు. ఈ సమస్య భారత్ లాంటి పెద్ద దేశాల్లో ఎక్కువగా ఉంది. అదే.. ప్రాథమిక దశలోనే గుర్తించగలిగితే మరణాలు నివారించవచ్చని కర్ణాటకలోని బెళగావికి చెందిన ఆకాశ్ కుల్‌గోడ్ ఆలోచన. ఈ మథనంలోంచి వచ్చిన ఆలోచనే.. మల్టీ క్యాన్సర్ ఎర్లీ డిటెక్షన్ (ఎంసీఈడీ) విధానం. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో కాగ్నిటివ్ న్యూరోసైన్స్ చేసిన ఆకాశ్.. కెనైన్ కాగ్నిటివ్ న్యూరోసైన్స్‌లో 3 అధ్యయనాలు, ఒక మేధోహక్కు కూడా పొందారు. శునకాల శిక్షణ నిపుణులైన ఇజ్రాయెల్‌కు చెందిన ఇటామర్ బిటన్‌తో కలిసి ఎంసీఈడీని కనుగొన్నారు. ఈ పరీక్షలకు బీగిల్స్, ల్యాబ్రడార్ శునకాలను ఎంచుకున్నారు. కర్ణాటకలో 6 ఆసుపత్రులతో ఒప్పందాలు చేసుకొని పరిశోధనలు చేస్తున్నారు.

# రేషన్ తీసుకోవడం లేదు..

## కార్డుదారులేమయ్యారు?

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రంలో అనుమానాస్పద రేషన్‌కార్డులపై ప్రభుత్వం దృష్టి సారించింది. కార్డులు, లబ్ధిదారుల సంఖ్య మేరకు డీలర్లకు ప్రతి నెలా రేషన్ పంపిస్తున్నప్పటికీ చాలామంది తీసుకోవడం లేదు. దీంతో పౌరసరఫరాల శాఖ గడిచిన ఆరు నెలల నుంచి బియ్యం తీసుకోనివారి లెక్కలు తీయగా.. ఏకంగా 96 వేల కార్డులు తేలాయి. ఇందులో ఈ నెల 22 వరకు చేపట్టిన విచారణలో 6 వేలకు పైగా రేషన్‌కార్డులు అనర్హమైనవిగా అధికారులు గుర్తించారు.

**క్షేత్రస్థాయిలో విచారణ..**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అనేక పథకాలకు రేషన్‌కార్డే అర్హత కావడంతో భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. అదే సమయంలో ఇప్పటికే ఉన్న లబ్ధిదారుల్లో అనేకమంది అనర్హులున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మే మొదటివారం నాటికి 90.71 లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో లబ్ధిదారుల సంఖ్య 2.93 కోట్లు. వీరి కోసం ప్రతి నెలా 1.90 లక్షల టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం డీలర్లకు పంపిస్తోంది. ఉచితంగా సన్నబియ్యం పంపిణీ మొదలయ్యాక వాటిని తీసుకోవడానికి బారులు తీరుతున్నా.. 1.6 లక్షల మంది మాత్రం ముందుకు రావడం లేదు. దీంతో పౌరసరఫరాల శాఖ వారి జాబితా తీసి ఆయా మండలాల్లో తహసీల్దార్లతో క్షేత్రస్థాయి విచారణ చేయిస్తోంది. లబ్ధిదారులు సదరు చిరునామాలో ఉంటున్నారా? లేదా మరణించారా? అని పరిశీలిస్తున్నారు. మరోవైపు వందేళ్ల వయసు పైబడి చనిపోయినవారు రేషన్ లబ్ధిదారుల జాబితాలో పెద్దసంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. మరికొందరికి రెండేసి కార్డుల్లో పేర్లున్నట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో తేలిన సమాచారాన్ని పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయానికి పంపిస్తున్నారు.

# పాలిసెట్‌లో 81.88%మంది పాస్

(మొదటిపేజీ తరువాయి)

మంది, ఎంబైపీసీ విభాగంలో 83,364 మంది ఉత్తీర్ణులయ్యారు. పరీక్ష 120 మార్కులకు నిర్వహించగా 36 మార్కులు పొందిన వారు ఉత్తీర్ణులవుతారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కనీసం ఒక మార్కు పొందటం తప్పనిసరి. ఎస్సీ విద్యార్థులు 18,039 మంది పరీక్ష రాయగా.. వారిలో ఇద్దరికి ఒక మార్కు కూడా రాకపోవడంతో తప్పారు. ఇక ఎస్టీ విద్యార్థులు 7,459 మందికి మొత్తం పాసయ్యారు. ఒక్కో అభ్యర్థికి ఎంపీసీ విభాగంలో ఒక ర్యాంకు, ఎంబైపీసీ పేరిట మరో ర్యాంకు కేటాయించారు. ఈ సందర్భంగా శ్రీదేవసేన మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం (202526)లో కొత్తగా కేసముద్రం, పటాన్‌చెరులో రెండు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు అందుబాటులోకి వస్తాయని, వాటికి ఏఐసీటీఈ నుంచి అనుమతులు వచ్చాయన్నారు. రెండు కొత్తవి కలిపి ప్రభుత్వ కళాశాలల సంఖ్య 59కి చేరిందని చెప్పారు. ఏఐసీటీఈ నుంచి ఇంకా అనుమతులు రాలేదని, వచ్చిన తర్వాత సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీటెట్ పరీక్షల కంట్రోలర్ షఫియాజ్ అక్తర్, డిప్యూటీ డైరెక్టర్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమంటే మీకు కృతజ్ఞత లేదా?

అమరావతి: 'రాష్ట్రంలో సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వం అనుకుంటోంది. ఈ రంగంలో ఉన్నవారి గౌరవ, మర్యాదలకు భంగం కలగకుండా చూస్తోంది. అలాంటిది తెలుగు సినీరంగంలో ఉన్న వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబును కనీసం మర్యాదపూర్వకంగా వారు కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంగా ప్రభుత్వం ముందుకు రావడం మినహా చిత్రరంగ అభివృద్ధి కోసం సంఘటితంగా వచ్చింది లేదు' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కార్యాలయం పేర్కొంది. ఈ మేరకు శనివారం ఓ సుదీర్ఘ ప్రకటన జారీచేసింది. అందులో సినీ పరిశ్రమకు సంబంధించిన అనేక విషయాలను ప్రస్తావించింది. ఆ వివరాలివీ..

**సంఘటితంగా ఎందుకు రారు?**

'సినీ పరిశ్రమ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచించినా ఎవరూ సానుకూలంగా స్పందించలేదు. తెలుగు అగ్రనటులను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఎలా ఇబ్బందులు పెట్టిందో తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వంటి సంఘాలు మరిచిపోయినట్లున్నాయి. రూ.కోట్ల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్నివిధాలా ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు సృజనాత్మకత ముడిపడిన ఈ రంగంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదని కూటమి పార్టీలు ఎన్నికల ముందు కూడా స్పష్టంగా చెప్పాయి. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులు పెట్టిందో నిర్మాతలు ఇప్పుడు మరిచిపోతే ఎలా? ఎన్నికల ముందు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చెప్పినట్లుగా కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు. అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ప్రభుత్వం తగు విధంగా ప్రోత్సహించింది' అని పవన్‌కల్యాణ్ కార్యాలయం పేర్కొంది. 'సినిమా వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బంది పడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. సినిమా రంగం వారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి టికెట్ ధరలు పెంచాలని కోరడం ఎందుకు? అందరూ కలిసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించాలని పవన్‌కల్యాణ్ గతంలోనే సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేష్‌బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమను అభివృద్ధి చేయవచ్చని కూడా పవన్‌కల్యాణ్ చెప్పారు. అయినా ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి టికెట్ ధరలు పెంచాలంటూ సినిమాటోగ్రఫీ శాఖకు అర్జీలు ఇస్తున్నారు. దానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోంది' అని చెప్పింది.

# ముందే పలకరించిన 'నైరుతి'

(మొదటిపేజీ తరువాయి)

**25 ఏళ్లలో మూడోసారి..**

సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తుంటాయి. అంచనాల కంటే బాగా ముందుగా రావడం 25 ఏళ్లలో ఇది మూడోసారి కాగా 16 ఏళ్లలో ఇదే తొలిసారి. గతంలో 2001, 2009లలో మే చివర్లో దేశంలోకి ప్రవేశించాయి. 2023లో వారం రోజులు ఆలస్యంగా జూన్ 8న, గతేడాది రెండు రోజులు ముందుగా మే 30న రుతుపవనాలు కేరళను తాకాయి. ప్రస్తుతం అరేబియా సముద్రంలో ఏర్పడిన వాయుగుండం రుతుపవనాలను బలంగా ముందుకు లాగినట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నందున చురుకుగా విస్తరిస్తాయని అంచనా వేస్తున్నారు. సోమవారానికే రాయలసీమ మీదుగా రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని భావిస్తున్నారు.

**తీరం దాటిన వాయుగుండం**

అరేబియా సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడింది. ఇది తూర్పు దిశగా పయనించి మహారాష్ట్రలోని రత్నగిరి, దాపోలి మధ్యలో తీరం దాటింది. తర్వాత తూర్పు దిశగా మహారాష్ట్ర వైపు కదులుతూ ఆదివారానికి తీవ్ర అల్పపీడనంగా బలహీనపడుతుందని అంచనా. దీని ప్రభావంతో మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు తీరం దాటిన వాయుగుండం మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీ మీదుగా పయనించి ఈ నెల 27 నాటికి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని అంచనా వేస్తున్నారు.

**27న మరో అల్పపీడనం**

ఉత్తర ఒడిశా సమీపంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఈ నెల 27 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. వీటి ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేస్తోంది. ఆదివారం అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, గుంటూరు, కాకినాడ తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. సముద్రం అలజడిగా మారినందున ఈ నెల 28 వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణశాఖ హెచ్చరించింది.





శ్రీకాకుళం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణను వారి స్వగ్రామం మోకాశ రాజపురంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

- సమయం న్యూస్, మే 24, వీరఘట్టం

# ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

అంబర్ పేట,మే 24(సమయం న్యూస్): అంబర్ పేట్ డివిజన్ లోని ఎం సి హెచ్ కాలనీలో గల ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా పరిశీలించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆసుపత్రిలో డెలివరీ పేషెంట్స్ కి అందుతున్నటువంటి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేషెంట్స్ పట్ల డాక్టర్లు,నర్సులు అందిస్తున్నటువంటి వైద్య సేవలు చాలా మెరుగ్గా ఉన్నాయని తెలియజేశారు .గౌరవ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ కృషితో ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణలో భాగంగా 50 పడకలతో నూతనంగా నిర్మించేందుకు 5 కోట్ల రూపాయలు మంజూరైనప్పటికీ,ఎటువంటి నిర్మాణ కార్యక్రమాలు జరగడంలేదని,అంబర్ పెట్ నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, త్వరలోనే వైద్య ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి పనులు ప్రారంభించాలని,డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దాక్షాయిని గారు ఉన్న తాధికారులతో మాట్లాడి పనులు ప్రారంభమయ్యే విధంగా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దాక్షాయిని, వైద్యులు నాగశ్రీ, సంధ్య,శ్వేత సంతోష్,



శ్రీమునిహ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ రఫిక్, సూరజ్ ముది రాజ్, అన్వేష్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్టళ్ల పై కొరడా

* స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ టీమ్ లు
* 38 హాస్టల్లకు షోకాజ్ నోటీసులు
* 7 హాస్టల్ కిచెన్ లను సీజ్
* రూ. 2,46,000/- జరిమానా విధింపు

హైదరాబాద్, మే 24: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు హాస్టళ్లలో టాస్క్ ఫోర్స్ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జీహెచ్ఎంసీ కమీషనర్ ఆదేశాల మేరకు వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం పలు ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్లను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తూ షోకాజు నోటీసులు, కిచెన్ సీజ్ తో పాటు జరిమానాలు విధించారు. ఈ టీమ్ శుక్రవారం నాడు 58 హాస్టళ్లను తనిఖీ చేసి 30 హాస్టళ్లకు నోటీసులు జారీ చేసి, 8 హాస్టల్ కిచెన్ లను సీజ్ చేశారు. అంతేకాకుండా సుమారు 2.45 లక్షల రూపాయల జరిమానా విధించారు. హాస్టల్ నిర్వాహకులు నిబంధనల ప్రకారం కాకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం మూలంగా ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో జిహెచ్ఎంసి కమీషనర్ టాస్క్ ఫోర్స్ బృందాలతో ప్రత్యేక డ్రైవ్ ద్వారా నగరంలోని హాస్టళ్లలో తనిఖీలు చేయించారు. హాస్టళ్ల ఆకస్మిక తనిఖీలకు కొనసాగింపుగా 24.05.2025 శనివారం ఎల్బీనగర్ జోన్‌లోని శ్రీనగర్ కాలనీ, లలిత నగర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతం, కూకట్‌పల్లి జోన్‌లోని KPHB, మూసాపేట్ ప్రాంతాలు, శేరిలింగంపల్లి జోన్‌లోని వినాయక్ నగర్, పత్రికా నగర్‌లలో ఈ డ్రైవ్ నిర్వహించారు. 60 హాస్టళ్లను తనిఖీ చేసి 38 హాస్టల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. 07 హాస్టల్ కిచెన్ లను మూసివేశారు. జీహెచ్ఎంసి చట్టం, 1955 నిబంధనల ప్రకారం బృందాలు రూ.2,46,000/ జరిమానా విధించారు.

# దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్

కంగ్టి, 24మే (సమయం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులను పెళ్లి చేసుకున్న వారికి ఇచ్చే ప్రోత్సాహకాలను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రూ.50 వేలుగా ఉన్న ప్రోత్సాహక సాయాన్ని రూ.1లక్షకు పెంచుతున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఈ పతాకం గతంలో ఒక్కరికే వర్తించేది ఇక నుంచి ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకున్నా ఈ ప్రోత్సాహకం వర్తిస్తుందని ప్రభుత్వం తెలిసిన విషయాన్ని పెళ్ళికాని



ప్రతి దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కంగ్టి మండలం దివ్యాంగుల అధ్యక్షులు భూరే లక్ష్మణ్ తెలియజేశారు.

# శ్రీ గురు పీఠం ప్రతిష్ట మహోత్సవానికి అందరూ ఆహ్వానితులే

* శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు!!

శివ్వంపేట మే 24(సమయం న్యూస్) : శ్రీగురు పీఠం గూడూర్ గ్రామం, శివంపేట మండలం, మెదక్ జిల్లా తెలంగాణలో జూన్ మూడు, నాలుగు, ఐదవ తారీఖున నిర్వహించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కలియుగ దత్తావతారుల గురుపరంపర దేవాలయంలో మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రాణ ప్రతిష్ట చేయబడే దివ్య మూర్తుల యంత్రాలు శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో విజయవంతంగా లక్ష గాయత్రి దత్తాత్రేయ మూలమంత్ర సహిత జపాలు మరియు గాయత్రీ సహిత



శ్రీ సాయినాథ మూలమంత్ర సహిత జపాలు పూర్తిచేసి సికింద్రాబాద్ లోని శ్రీ విశ్వ శ్రీ నిలయమునకు చేర్చడమైనది. జూన్ రెండవ తారీఖు వరకు శ్రీ విశ్వశ్రీ నిలయంలో ఇట్టి యంత్రాలకు నిత్య దీపారాధన జరుపబడును తదుపరి జూన్ రెండవ తారీకు ఉదయం శ్రీ గురు పీఠమునకు చేర్చబడతాయి అని భక్త మహాశయులందరికీ తెలియజేస్తున్నాం. ఈ మహత్తర కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ ఈ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ తో పాటు గౌరవ ట్రస్ట్ సభ్యులు శ్రీమతి రమాదేవి జిన్నారం సూర్య కుమార్ గౌడ్ జిన్నారం శ్రీనివాస్ గౌడ్ ఎల్లమ్మ గూడెం రాజా రమణ గౌడ్, పబ్బ మహేష్ గుప్తా, శాస్త్రుల వామన శర్మ, శ్రీ మారెళ్ళ మోహన్రావు శ్రీ నోముల హనుమంతు, శ్రీ రాజ్యం బిక్షపతి నిరంతరంగా ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు కావున భక్త మహాశయులందరూ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసి జగద్గురు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కలియుగ దత్తావతారుల దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందాలని శ్రీ గురు పీఠం తరపున అందించే తీర్థప్రసాదాలు అన్నప్రసాదాలు స్వీకరించి ఈ శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులందరినీ ఆశీర్వదించాలని భక్త మహాశయులందరిని కోరుతున్నాం. భక్త మహాశయులందరికీ సర్వ శుభాలు కలగాలని శ్రీ గురిపిటం తరపున ప్రార్థిస్తున్నాం.

# నరేంద్ర మోడీ మాన్ కి బాత్ ప్రత్యక్ష ప్రసారం



అంబర్ పేట, మే, 24(సమయం న్యూస్) : భారత ప్రధాని నరేంద్ర మోదీ 122 వ మాన్ కి బాత్ (మనసులో మాట) ఈ నెల 25 న ఆదివారం ఉదయం 11.00 గంటలకు (హిందీ) 11.30 గంటలకు (తెలుగు) అనువాదంలో ప్రత్యక్ష ప్రసారం అవుతుందని అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గం మాన్ కి బాత్ ఇంచార్జి నాయిని బుచ్చిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అసెంబ్లీ నియోజకవర్గంలోని 236 బూతుల్లో అసెంబ్లీ పథాధికారులు, డివిజన్ పదాధికారులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అందరూ కుటుంబసమేతంగా తప్పనిసరిగా వీక్షించవలసిందిగా కోరారు. కార్యక్రమం అనంతరం ఫోటోలను సరల్ ఆప్(SARAL APP)మరియు నమో ఆప్(NAMO APP)లో అప్ లోడ్(UPLODE )చేయలన్నారు. ప్రత్యక్ష ప్రసారం అనంతరం నిర్వహించబోయే క్విజ్ పోటీ లో పాల్గొన్నవారికి పిఎంఓ కార్యాలయం నుండి సర్టిఫికెట్ ఇస్తారనీ అలాగె గెలిచినవారిని ప్రధాని నరేంద్ర మోడీ నీ నేరుగా కలిసే అవకాశం ఉంటుందన్నారు.

# పిసిసి ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి కి కాంగ్రెస్ నాయకులకు శ్రీ గురు పీఠం ప్రాణ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేత!

గురుపీఠం ఫౌండర్ చైర్మన్ జి, శివకుమార్ గౌడ్!!

శివంపేట్ మే 24 (సమయం న్యూస్) : పీసీసీ ప్రధాన కార్యదర్శి ,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా ను వారి నివాసములో, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ , ట్రస్టు సభ్యులు మారెళ్ళ మోహన్ రావు శ్రీ గురు పీఠం లో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహా స్వామి గురుపరంపర దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ట, ఆది వృక్షాల పంచవటి, మరియు శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాశిష్టాన్ని తెలియజేసి జూన్ 5 న జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమమునకు





రావలసిందిగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగినది. పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి , శివంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు స్పందిస్తూ తప్పకుండా ప్రతిష్ట కార్యక్రమానికి వస్తామని చెప్పారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్ శ్రీనివాస్

నర్సాపూర్ మే 24, (సమయం న్యూస్) : నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామంలోని ప్యాక్స్ సెంటర్ వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో శ్రీనివాస్ తనిఖీ చేశారు లారీలు సమయానికి రాకపోవడంతొ ఇబ్బంది పడుతున్న రైతుల చూసి ఎమ్మార్వో సమక్షంలో ఒక లారీని లోడ్ చేసి రైస్ మిల్లు కు పంపించారు కేంద్రంలోని రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు తూకం వేసిన బస్తాలను వేగంగా లోడ్ చేసి రైస్ మిల్లు కు పంపాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఫైజాల్ రైతులు ఉన్నారు





# మారిన విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్లు

గుమ్మడిదల , మే 24, సమయం న్యూస్ : విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్లు మారాయని ఏడిఇ దుర్గాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.సంగారెడ్డి జిల్లా జిన్నారం, గుమ్మడిదల మండలాలకు చెందిన విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్లు మార్పును గమనించి ,ఏదైనా సమస్య వుంటే ఈ నెంబర్ లను సంప్రదించాలని ఆయన కోరారు. గుమ్మడిదల ఏడిఈ నెంబర్ 8712473235, బొంతపల్లి ఏఈ నెంబర్ 8712473244, జిన్నారం ఏఈ నెంబర్ 8712473243.



## మహిళా సమాఖ్యల బలోపేతానికి చర్యలు

* **సెర్ప్ డీపీయం మోహన్**

వెల్దుర్తి మే 24, (సమయం న్యూస్): మహిళా సమాఖ్యల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సెర్ప్ డీపియం మోహన్ అన్నారు. శనివారం వెల్దుర్తి మండలం లోని స్త్రీశక్తి భవన్లో నూతనంగా మండల సమాఖ్య కార్యవర్గ ఎన్నికలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కెటాయిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు.

* **మహిళా సమాఖ్య మండల నూతన కార్యవర్గం**

మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా కొండపల్లి రూప . కార్యదర్శిగా చర్ల సోనీ, కోశాధికారిగా గోగుల భాగ్యరాణి, లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏపియం శంకరయ్య, సీసీలు, మహిళా సమాఖ్య సభ్యులు హాజరయ్యారు.



## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

రాయపోల్, మే 24 : రాయపోల్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఇందులో భాగంగానే ఆక్సికేర్ ఆస్పత్రి సిబ్బంది. డాక్టర్లు ఉదయం గ్రామానికి చేరుకొని పంచాయతీ కార్యాలయం వద్ద రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 190 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆక్సిర్ కేర్ వైద్య సిబ్బంది మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మరింత వైద్య సేవలను మెరుగుపరిచేందుకు గ్రామ గ్రామాన ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఆయా గ్రామాల ప్రజలు. రోగులు సద్వినియోగం




చేసుకోవాలని సూచిం చారు. అన్ని రకాల వైద్య జబ్బులకు గ్రామాల్లోకి వచ్చి ప్రజలకు పరీక్షలు నిర్వహించి అక్కడనే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాగా వైద్య శిబిరంలో డాక్టర్ రోహిత్ రెడ్డి. డాక్టర్ రంజిత్. మార్కెటింగ్ శ్రావణ్. కార్తీక్. ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో తిరంగా ర్యాలీ

* **దేశ సమగ్రతను దెబ్బతీస్తే ఊరుకునేది లేదు**
* **మోడీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్**
* **సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్**

గజ్వేల్, మే 24 : ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం చూపిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ శనివారం భారత సైనిక చర్య విజయానికి మద్దతుగా గజ్వేల్ పట్టణ, మండల బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గజ్వేల్లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. అంగడిపేట హనుమాన్ దేవాలయం నుంచి ఇందిరాపార్క్ మీదగా వివేకానంద చౌక్ వరకు నిర్వహించబడిన 'తిరంగా యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతజాతి ప్రపంచంలో తలెత్తుకొని జీవిస్తుందన్నారు. అన్ని దేశాల కంటే అతి గొప్ప ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా ఎదుగుతుందన్నారు. అభివృద్ధిని విధ్వంసంతో అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే దుర్మార్గులు మన మీద దాడి చేస్తే దీటుగా మనం జవాబు చెప్పామో ప్రపంచానికి తెలిసి వచ్చిందన్నారు. మోడీ దుఖాన్ని దిగమిందుకొని ఒకటే హెచ్చరిక చేశారని, మా దేశం జోలికొస్తే మా సమగ్రతని దెబ్బతీసే ప్రయత్నం చేస్తే ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని సంకేతం ఇచ్చారన్నారు. రాబోయే కాలంలో ఎవరి దయ దక్షిణ్యాల మీద బ్రతికే పరిస్థితి భారతదేశానికి లేదన్నారు. ప్రాణాలు తెగించి పోరాడుతున్న సైనికులకు దేశం శిరస్సు వంచి వందనం చేస్తుందన్నారు. మన సైనికులకు 140 కోట్ల ప్రజలు అండగా ఉన్నారని తెలియజేస్తూ ఈరోజు తిరంగా ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, సామాజిక సమరత వేదిక రాష్ట్ర కన్వీనర్ ఆకుల నరేష్ బాబు, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ ఐఎంఏ ప్రెసిడెంట్ నాగమున్నెయ్య, రిటైర్డ్ ఆర్మీల చంద్రం, రాష్ట్ర నాయకులు ఎల్లు రామిరెడ్డి, కుడిక్యాల రాములు, పేర్ల శ్రీనివాస్, నలగామ శ్రీనివాస్, ఎరుపుల వెంకటరమణ, పూదారి నందన్ గౌడ్, సింగం సత్తయ్య, తిరంగ జెండా ర్యాలీ జిల్లా కన్వీనర్ కృష్ణమూర్తి, జగదేవ్పూర్, కుక్కునూరు పల్లి, కొండపాక,వర్గల్, ములుగు మండల అధ్యక్షులు దాసరి ఐలయ్య యాదవ్, అనుముల సంపత్ రెడ్డి, నీల సత్యం,తిరుపతిరెడ్డి, లక్ష్మణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి మన్నేం శశిధర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చిప్యాల వెంకటరెడ్డి, సందీప్, నరసింహా, హారి కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల రేషన్ కోటా ఒకేసారి పంపిణీ

* **కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్, మే 24 (సమయం న్యూస్): ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వచ్చే మూడు మాసాలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు



కలిగిన వారు ఒకేసారి పొందవచ్చని అన్నారు. ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, చౌక ధరల దుకాణ డీలర్లు మూడు మసాల కోటాను దిగుమతి చేసుకుని వినియోగదారులకు సకాలంలో బియ్యం కోటా పంపిణీ చేయాలని సూచించారు. జూన్ 01 నుండి 30వ తేదీ లోపు పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. బియ్యం పంపిణీలో అవకతవకలు, అలసత్వానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వానాకాలం సీజన్‌లో సంభవించే వర్షాలు, వరదలు, నిల్వ సమస్యలు తదితర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రేషన్ దుకాణాలకు సకాలంలో బియ్యం నిల్వలు చేరుకునేలా, కార్డు హోల్డర్లకు వారి కోటా మేరకు ఏకకాలంలో మూడు నెలల పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు సరుకులు సక్రమంగా తరలించేలా, బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

# ప్రైవేట్ హాస్టళ్ల పై కొరడా..

* **స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ టీమ్ లు**
* **38 హాస్టళ్లకు షోకాజ్ నోటీసులు**
* **7 హాస్టల్ కిచెన్ లను సీజ్**
* **రూ. 2,46,000/- జరిమానా విధింపు**

హైదరాబాద్, మే 24: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు హాస్టళ్లలో టాస్క్ ఫోర్స్ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జీహెచ్ఎంసీ కమీషనర్ ఆదేశాల మేరకు వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం పలు ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్లను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తూ షోకాజు నోటీసులు, కిచెన్ సీజ్ తో పాటు జరిమానాలు విధించారు. ఈ టీమ్ శుక్రవారం నాడు 58 హాస్టళ్లను





తనిఖీ చేసి 30 హాస్టళ్లకు నోటీసులు జారీ చేసి, 8 హాస్టల్ కిచెన్ లను సీజ్ చేశారు. అంతేకాకుండా సుమారు 2.45 లక్షల రూపాయల జరిమానా విధించారు. హాస్టల్ నిర్వాహకులు నిబంధనల ప్రకారం కాకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం మూలంగా ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో జిహెచ్ఎంసి కమీషనర్ టాస్క్ ఫోర్స్ బృందాలతో ప్రత్యేక డ్రైవ్ ద్వారా నగరంలోని హాస్టళ్లలో తనిఖీలు చేయించారు. హాస్టళ్ల ఆకస్మిక తనిఖీలకు కొనసాగింపుగా 24.05.2025 శనివారం ఎల్బీనగర్ జోన్‌లోని శ్రీనగర్ కాలనీ, లలిత నగర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతం, కూకట్‌పల్లి జోన్‌లోని KPHB, మూసాపేట్ ప్రాంతాలు, శేరిలింగంపల్లి జోన్‌లోని వినాయక్ నగర్, పత్రికా నగర్‌లలో ఈ డ్రైవ్ నిర్వహించారు. 60 హాస్టళ్లను తనిఖీ చేసి 38 హాస్టల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. 07 హాస్టల్ కిచెన్ లను మూసివేశారు. జీహెచ్ఎంసి చట్టం, 1955 నిబంధనల ప్రకారం బృందాలు రూ.2,46,000/జరిమానా విధించారు.

# లక్ష్యం మేరకు టాక్స్ వసూలు చేయాలి: కమీషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్, మే 24(సమయం న్యూస్) : లక్ష్యం మేరకు టాక్స్ వసూలు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వార్ హాల్ లో టౌన్ ప్లానింగ్ అడిషనల్ సి సి పి, డిప్యూటీ కమిషనర్లు, ఏ.సి.పి లతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ కంటెంప్ట్ కోర్టు కేసుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... బిల్లు కలెక్టర్లు రెసిడెన్షియల్ టాక్స్ తో పాటుగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు కూడా వాసులు చేయాలని డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించారు. రెసిడెన్షియల్ నుండి కమర్షియల్ గా మార్చి పన్ను వసూళ్లు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. సర్కిల్ స్థాయిలో దినం తప్పించి దినం సమీక్ష చేసుకుని టాక్స్ వసూళ్ల లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. డి సి లతో టాక్స్ పై అడిషనల్ కమీషనర్ కూడా రివ్యూ చేయాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం చివరి రోజుల్లో వాసులు చేయకుండా నిర్దేశించిన లక్ష్యం మేరకు వసూలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అంతకు ముందు కమీషనర్ వివిధ జోన్ లలో ఉన్న కంటెంప్ట్ కేసులకు సరైన రిప్లై ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఒక్కొక్క జోన్ వారిగా కంటెంప్ట్ కేసులు సమీక్షించారు. కోర్టు తీర్పు ప్రకారం గా సరైన రిప్లై ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో అవసరమైన సహాయం కొరకు లీగల్ ఓ.ఎస్.డి, అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ, సిసిపి శ్రీనివాస్ లను సంప్రదించాలని సూచించారు. కంటెంప్ట్ కేసులు తర్వాత




వచ్చే వారంలో రిట్ పిటిషన్ లపై రివ్యూ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో సిసిపి శ్రీనివాస్, అడిషనల్ కమీషనర్లు అనురాగ్ జయంతి, సత్యనారాయణ, వేణు గోపాల్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రామ్ నాయక్, ఆడిషనల్ సిసిపి వెంకన్న, లీగల్ ఓ.ఎస్.డి సుధీర్, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల కోసం ప్రత్యేక కిడ్స్ ప్లే జోన్ ఏర్పాటు

* **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కాళేశ్వరం మే24 (సమయం న్యూస్) : సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల చిన్నారుల కోసం ఉచితంగా కిడ్స్ ప్లే జోన్ ఏర్పాటు సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో సరస్వతి ఘాట్ కు చేరుకుంటున్నారు. పుష్కరాల ప్రత్యేకతను మరింత ఆసక్తి కరంగా మార్చడంలో భాగంగా, ఘాట్ ప్రాంగణంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చొరవతో కిడ్స్ ప్లే జోన్ ఏర్పాటు చేశారు. ఈ ప్లే జోన్ ఉచితంగా అందుబాటులో ఉండి, భక్తుల కుటుంబాలతో వచ్చిన చిన్నారులు ఇక్కడ వివిధ రకాల ఆటలలో



పాల్గొని ఆహ్లాదకరంగా గడుపుతున్నారు. జంపింగ్ క్యాసిల్స్, స్లైడ్స్, స్వింగ్‌లు, బాల్ పూల్ వంటి ఆకర్షణీయమైన ఆట వస్తువులు ఏర్పాటు చేయబడ్డాయి. పిల్లల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్లే జోన్ వద్ద సిబ్బందిని నియమించి పిల్లల పర్యవేక్షణ చేపట్టారు. ఈ ఏర్పాటు వల్ల భక్తులు నిమగ్నమైన సమయంలో వారి పిల్లలు ఆనందంగా గడిపే అవకాశం లభిస్తోంది. పుష్కరాలను సందర్శించే ప్రతి కుటుంబానికీ ఇది అదనపు ఆకర్షణగా మారింది. ఈ కిడ్స్ ప్లే జోన్‌ను సమర్థంగా నిర్వహిస్తూ, పుష్కరాల సందర్శకులకు ఆనందాన్ని అందించడంలో భాగస్వాములవుతున్నారు నిర్వాహకులు.

# 10 వ రోజు సరస్వతి నవరత్న మాల హారతి అశేష భక్తులు...

కాళేశ్వరం మే24(సమయం న్యూస్) : సరస్వతి పుష్కరాలలో భాగంగా 10వ రోజు ఘనంగా జరిగిన సరస్వతి నవరత్న మాలా హారతి శనివారం సాయంత్రం సరస్వతి పుష్కరాల 10వ రోజును పురస్కరించుకొని, సరస్వతి ఘాట్ వద్ద నిర్వహించిన సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత అద్భుతంగా నిర్వహించబడింది. ఈ హారతిని కాశీ పూజారులు సంప్రదాయబద్ధంగా నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. సుమారు 45 నిమిషాల పాటు జరిగిన ఈ హారతి కార్యక్రమం పూర్తిగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. హారతి దీపాల వెలుగులు, పూజారుల శంఖారావం ఘాట్ పరిసరాలను మారు మ్రోగించాయి. సరిగ్గా సాయంత్రం 7.30 గంటల నుంచి ప్రారంభమైన హారతి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సరస్వతీ దేవి నవరత్న మాలా హారతిని కన్నుల పండువగా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలు గత 9 రోజుల నుండి భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయని, భక్తులు యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరిస్తున్నారని తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరూ ఎంతో కృషి చేస్తున్నారని, ఈ విధమైన



కార్యక్రమాలు ప్రజల్ని ఆధ్యాత్మికంగా ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

# అటవీ శాఖ అనుమతుల పై ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లా ప్రతినిధుల తో సమావేశం ఏర్పాటుచేసిన మంత్రి కొండా సురేఖ..



హైదరాబాద్,మే24( సమయం న్యూస్) : ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో పంచాయతీరాజ్, ఆర్&బీ శాఖల మౌలిక సదుపాయాల పనులకు అటవీ శాఖ అనుమతుల జాప్యం తలెత్తుతోంది. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు శనివారం హైదరాబాద్ సచివాలయంలో అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ భేటీలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో పాటు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, సీసీఎఫ్‌లు, డీఎఫ్‌ఓలు, ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు పటేల్, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్‌లు మాట్లాడారు. అటవీ అనుమతులు ఆలస్యమవడం వల్ల అభివృద్ధి పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. అధికారుల నివేదికలు, ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకున్న మంత్రులు, సమస్యను త్వరగా పరిష్కరించి అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శాఖల మధ్య సమన్వయంతో పనుల వేగాన్ని పెంచాలని నిర్ణయించారు.

# నేడే( ఆదివారం) యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు పూర్తి

* **జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలు**
* **అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి**

***హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ, మే 24( సమయం న్యూస్): యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ ఎగ్జామినేషన్ 2025 నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కోసం హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. యూపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను 4141 మంది అభ్యర్థులు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష రెండు సెషన్లలో ఉంటుందన్నారు. మొదటి సెషన్ పరీక్ష ఆదివారం ( మే 25న) ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు, రెండో సెషన్ లో పరీక్ష మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు 30 నిమిషాల ముందుగానే చేరుకోవాలన్నారు. ఉదయం 9 తర్వాత, మధ్యాహ్నం 2 గంటల తర్వాత వచ్చే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరని పేర్కొన్నారు. కావున అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు అందులో పేర్కొన్న గుర్తింపు కార్డులలో ఏదైన ఒక కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు. పరీక్ష కేంద్రానికి అడ్మిట్ కార్డు తో పాటు పెన్ను, పెన్సిల్లు వెంట తెచ్చుకోవాలన్నారు. చేతి గడియారాలు కూడా అనుమతించబడవని అన్నారు. పరీక్షా కేంద్రంలోనికి ఉదయం 8, మధ్యాహ్నం 1:00 గంటల నుండి పరీక్ష రాసే అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని కలెక్టర్ ప్రకటనలో తెలియజేశారు.

# 15 వ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన మేయర్ గుండు సుధారాణి

* **వరంగల్ కార్పొరేషన్**

మే24( సమయం న్యూస్) : బల్దియా పరిధి 15వ డివిజన్ లో జనరల్ నిధులు రూ.99.80 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న ఏక శిలా జంక్షన్ అభివృద్ధి పనులు మరియు రూ.98 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి పనుల తో పాటు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.80 లక్షల అంచనా వ్యయం తో అంబేద్కర్ విగ్రహం నుండి రెడ్డి



పాలెం క్రాస్ రోడ్ వరకు చేపట్టనున్న ఇరువైపుల . స్ట్రాం వాటర్ డ్రైన్ & అంతర్గత డ్రైన్ ల నిర్మాణానికి స్థానిక పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ..... ఈ కార్యక్రమం లో కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే కార్పొరేటర్ ఆకుల మనోహర్ ఇంజనీరింగ్ అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

* **అదనపు కలెక్టర్ డి.వేణు**
* **పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్, రాఘవ పూర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి, మే 24(సమయం న్యూస్) : పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, రాఘవ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 13 వేల 500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 3 వేల 500 క్వింటాళ్లు సైతం నాణ్యత ప్రమాణాలు రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సెంటర్ ఇంచార్జి కు సూచించారు. తడిసిన ధాన్యం ఆరబెట్టిన తర్వాత తేమ శాతం రాగానే తూకం వేసి కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గన్ని బ్యాగులు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాఘవ పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అదనపు హమాలీలను ఏర్పాటు చేసి పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ 3 నుంచి 4 రోజులలో పూర్తి చేయాలని



అదనపు కలెక్టర్ ఆదేశించారు. నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

* **సబ్ కలెక్టర్, ఎంఈఓ లతో సమీక్షా సమావేశం**

బోధన్ పట్టణం, మే 24, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోనీ ఇందూరు సంస్థలో బోధన్ మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులలో శనివారం విద్యా ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య కలిసి అధ్యక్షత వహించారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడమే ప్రధాన ఆశయంగా ఉంచుకుని, వివిధ చర్యలపై చర్చ జరిగింది.






1) అభ్యాస ఫలితాలను మెరుగుపరచడంపై ప్రాధాన్యత విద్యార్థుల పాఠశాల పనితీరును పెంచేందుకు అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ వ్యూహాలు రూపొందించారు. అభ్యాస ఫలితాల పెరుగుదల కోసం ఉపాధ్యాయుల బోధన విధానాలను కూడా సమీక్షించాలని సూచించారు.

2. అభ్యాస ఫలితాల కొలత - పరీక్షల మాధ్యమంగా అంచనా విద్యా సంవత్సరంలో మూడు దశల్లో విద్యార్థుల అభివృద్ధిని అంచనా వేసేందుకు బేస్‌లైన్, మిడ్‌లైన్, ఎండ్‌లైన్ పరీక్షలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇది విద్యా పురోగతిని సమర్థవంతంగా కొలవడానికి సహాయపడనుంది.

3. పర్యవేక్షక సందర్శనల ప్రాముఖ్యత

కాంప్లెక్స్ హెచ్ఎంలు మరియు ఎంఈఓలు తరచుగా పాఠశాలలకు సందర్శనలు చేసి బోధన అభ్యాస నాణ్యతను పర్యవేక్షించాలని నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలల్లో ఎదురయ్యే సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించాలన్నదే లక్ష్యం. ఈ సమావేశం ద్వారా నాణ్యమైన విద్యా పద్ధతులు, సమిష్టి కృషి ద్వారా ప్రతి విద్యార్థి అభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోవాలనే స్పష్టమైన సంకల్పం వ్యక్తమైంది.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

: **కమీషనర్ ఆర్.వి.కర్ణన్**

హైదరాబాద్, మే 24(సమయం న్యూస్): జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో అసెంబ్లీ ముందున్న గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పూల అలంకరణతో పాటు విద్యుత్ దీపాల అలంకరణ చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమీషనర్ వెంట ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, గోషామహల్ డిప్యూటీ కమీషనర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

* **జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

ఆదిలాబాద్ మే24, (సమయం న్యూస్): గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై శనివారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా శాఖల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 83 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి నలంద డిగ్రీ కళాశాల మావల మండలం లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష కొనసాగుతుందని సూచించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి గంట



ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని హితవు పలికారు. పరీక్ష ప్రారంభం అయిన మీదట ఆలస్యంగా వచ్చే వారిని లోనికి అనుమతించరని స్పష్టం చేశారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ జరపాలని, నియమ నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ వినోద్ కుమార్ , జిల్లా రవాణా అధికారి , కలెక్టరేట్ ఏ.ఓ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలు

* **బోధన్ 4వ వార్డ్ లో కాలనీవాసుల ఆవేదన**

బోధన్ పట్టణం, మే 24, సమయం న్యూస్ : బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థుల ఎంపికలో భారీగా అవకతవకలు చోటుచేసుకున్నట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఒకే ఇంట్లో రెండు ఇంటి లోన్లు మంజూరవడం, ఇప్పటికే ఆర్.సి.సి ఇల్లు, ఫోర్ వీలర్ కారు కలిగిన కుటుంబాలకు ఇల్లు మంజూరు కావడం న్యాయ సమ్మతం కాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇంటి పథకం ప్రయోజనం అందాలని కోరుతూ కాలనీవాసులు సబ్ కలెక్టర్ వికాస్ మహతో కి, మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అధికారులు స్పందించి, ఎంపిక ప్రక్రియను మళ్లీ సమీక్షిస్తామని హామీ ఇచ్చారు. కాలనీవాసులు అధికారులు ఇచ్చిన హామీతో సంతోషం వ్యక్తం చేస్తూ, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ఈ వినతి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు జాదవ్ ప్రవీణ్ నాయక్, మైనార్టీ నాయకులు ఉస్మాన్, ఖుద్దుస్, అలాగే కాలనీవాసులు గజపాక సాగర్, ఉదయ్ కిరణ్, కనకయ్య, విజ్జు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ రైల్వే స్టేషన్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్

విజయవాడ: విజయవాడ రైల్వే స్టేషన్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. అప్రమత్తమైన రైల్వే పోలీసులు బాంబు స్క్వాడ్ సాయంతో స్టేషన్ మొత్తం తనిఖీలు చేపట్టారు. అన్ని ప్లాట్‌ఫామ్‌లలోనూ విస్తృతంగా గాలించారు. ఎక్కడా అనుమానాస్పద వస్తువులేవీ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఫోన్ కాల్‌ను ట్రేస్ చేసిన సాంకేతిక సిబ్బంది దానిని ఫేక్ కాల్‌గా నిర్ధరించారు. మరోవైపు నగరంలోని బీసెంట్ రోడ్డులో ఉన్న ఎల్ఐసీ భవనానికి ఇవాళ బాంబు బెదిరింపు వచ్చిన సంగతి తెలిసిందే. గుర్తు తెలియని వ్యక్తి కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి బాంబు పెట్టినట్లు బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు, బాంబ్‌స్క్వాడ్ బీసెంట్ రోడ్డులోని దుకాణాలను తనిఖీ చేశారు. అయితే, ఈ రెండు సందర్భాల్లోనూ ఫోన్ చేసింది ఒక్కరేనా? వేర్వేరు వ్యక్తులా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.



*** ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు**

ముంబయి నుంచి విశాఖ వచ్చే ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు పెట్టామని ఫోన్‌కాల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విశాఖ రైల్వే స్టేషన్‌లో రైలును ఆపి బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించింది. ఎస్2 బోగీలో అనుమానిత బ్యాగ్‌ను గుర్తించారు.

## స్కార్పియో వాహనం ఢీకొని ఇద్దరు తెదేపా నేతలు మృతి

వెల్దుర్తి: పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం బోదలవీడు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెదేపా నేతలు మృతి చెందారు. గుండ్లపాడుకు చెందిన వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. స్కార్పియో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఢీకొన్న స్కార్పియో వాహనం తెదేపా నేత వెంకట్రామయ్యదిగా గుర్తించారు. తెదేపాలోని రెండు వర్గాల మధ్య కొన్నాళ్లుగా ఆధిపత్య పోరు కొనసాగు తోంది. వెంకట్రామయ్య వర్గం ఇటీవలే వైకాపా నుంచి తెదేపాలోకి వచ్చింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు




చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురి మృతి

కడప నేర వార్తలు: కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు



నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## యోగా దినోత్సవం విశాఖలో జరగనుండటం అదృష్టం.. : మంత్రి అనిత

విశాఖపట్నం: భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు డీబీవీ స్వామి, అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ''11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వ హించనుండటం అదృష్టం.



రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారు''అని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## విజయవాడలోని ఎల్ఐసీ భవనానికి బాంబు బెదిరింపు

విజయవాడ: నగరంలోని బీసెంట్ రోడ్డులో ఉన్న ఎల్ఐసీ భవనానికి బాంబు బెదిరింపు వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తి కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి బాంబు పెట్టినట్లు బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు, బాంబ్‌స్క్వాడ్ బీసెంట్ రోడ్డులోని దుకాణాలను తనిఖీ చేస్తున్నారు.



## ఇండస్ట్రీని అడ్డం పెట్టుకుని వివాదాలు సృష్టిస్తే సహించం..

*** మంత్రి హెచ్చరిక**

చిత్ర పరిశ్రమను అడ్డం పెట్టుకొని అనవసరంగా వివాదాలు సృష్టించేందుకు చేసే ప్రయత్నాలను సహించబోమని ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ వార్నింగ్ ఇచ్చారు. జూన్ 1వ నుంచి థియేటర్ల బంద్ నిర్ణయంపై హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో పూర్తి స్థాయి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. పరిశ్రమకు నష్టం వాటిల్లకుండా, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, ప్రొడ్యూసర్ల ప్రయోజనాలను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్య అనుకూల వాతావరణం ఉంది. టికెట్ రేట్లు, షూటింగ్ అనుమతుల విషయంలో ఇప్పటికీ అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాం. సినీ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కొత్త ఫిల్మ్ పాలసీ రూపకల్పన జరుపుతున్నట్లు తెలిపారు. సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శికి కందుల దుర్గేష్ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' సినిమా రిలీజ్‌కు ముందు థియేటర్లు బంద్ చేయాలని తెలుగు రాష్ట్రాల ఎగ్జిబిటర్స్



నిర్ణయం తీసుకున్నారనే విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.

## విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలో విషాదం.. విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి

విజయవాడ: నగరంలోని బెంజ్ సర్కిల్ సమీపంలో శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. ఓ భవనంలో విద్యుదాఘాతంతో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఒకరి పేరు ముత్యాలమ్మగా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు సేకరిస్తున్నారు. అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు



## మళ్లీ అదే తరహా ఘటన.. ఆందోళనలో వైసీపీ నాయకులు




గుంటూరు జిల్లా తాడేపల్లి లో వైఎస్సార్ సీపీ కార్యాలయం సమీపంలో అగ్నిప్రమాదం కలకలం రేగింది. అక్కడ ఉన్న గ్రీనరీకి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో వైసీపీ కార్యాలయం సిబ్బంది అలర్ట్ అయింది. ఫైర్ సిబ్బందికి ఫోన్ చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజిన్లు మంటలను అదుపు చేశాయి. అయితే ఇదే తరహా ఘటనలు గతంలోనూ రెండు సార్లు జరిగాయి. ఇప్పుడు మళ్లీ జరగడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పదే పదే ఘటనలు పునరావృతం కావడంతో అటు వైసీపీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో వైసీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. గతంలోనూ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పుడు సైతం వైసీపీ నేతలు చేసిన ఫిర్యాదును స్వీకరించారు. స్థానిక సీసీ టీవీ పుటేజులను పరిశీలిస్తున్నారు. అసలు అక్కడే ఎందుకు గ్రీనరికీ నిప్పు పెడుతున్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## జైల్లో ఉన్న మాజీ ఐపీఎస్‌కు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు

ముంబై నటీ జెత్వానీ అక్రమ అరెస్ట్ కేసు, ఏపీపీఎస్సీ అవకతవకల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు పోలీసుల కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. గత కొద్ది రోజులుగా ఆయనను పోలీసులు విచారిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఆయన విజయవాడ జైలులో ఉన్నారు. అయితే శనివారం ఉదయం ఆంజనేయులు ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. బీపీలో హెచ్చుతగ్గులు రావడంతో ఆయన అస్వస్థతకు గురైనట్టు జైలు డాక్టర్ పోలీసులకు సమాచారం అందించారు.

# విజయవాడ రైల్వే స్టేషన్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్

విజయవాడ: విజయవాడ రైల్వే స్టేషన్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. అప్రమత్తమైన రైల్వే పోలీసులు బాంబు స్క్వాడ్ సాయంతో స్టేషన్ మొత్తం తనిఖీలు చేపట్టారు. అన్ని ప్లాట్‌ఫామ్‌లలోనూ విస్తృతంగా గాలించారు. ఎక్కడా అనుమానాస్పద వస్తువులేవీ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఫోన్ కాల్‌ను ట్రేస్ చేసిన సాంకేతిక సిబ్బంది దానిని ఫేక్ కాల్‌గా నిర్ధరించారు. మరోవైపు నగరంలోని బీసెంట్ రోడ్డులో ఉన్న ఎల్ఐసీ భవనానికి ఇవాళ బాంబు బెదిరింపు వచ్చిన సంగతి తెలిసిందే. గుర్తు తెలియని వ్యక్తి కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి బాంబు పెట్టినట్లు బెదిరించాడు. దీంతో



అప్రమత్తమైన పోలీసులు, బాంబ్‌స్క్వాడ్ బీసెంట్ రోడ్డులోని దుకాణాలను తనిఖీ చేశారు. అయితే, ఈ రెండు సందర్భాల్లోనూ ఫోన్ చేసింది ఒక్కరేనా? వేర్వేరు వ్యక్తులా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

*** ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు**

ముంబయి నుంచి విశాఖ వచ్చే ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు పెట్టామని ఫోన్‌కాల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విశాఖ రైల్వే స్టేషన్‌లో రైలును ఆపి బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించింది. ఎస్2 బోగీలో అనుమానిత బ్యాగ్‌ను గుర్తించారు.

# షాండ్లియర్ కాదు లైటే



ఇల్లంతా లైట్లను ఏర్పాటు చేసుకోవడం, ఆడంబరం కోసం ముందు గదిలో షాండ్లియర్‌ను వేలాడదీయడం ఎవరైనా చేసేదే. ఇవి కాకుండా లైట్లతోనే ఇంటికి ఇంకాస్త ట్రెండీలుక్‌ను తేవాలనుకుంటే ఈసారి 'ఎల్ఈడీ సీలింగ్ లైట్ల'ను ఎంచుకుని చూడండి. రంగురంగుల పూలూ, లతలూ మేళవించిన డిజైన్లతో ఆకట్టుకునే ఈ లైట్లను ఇంటి పైకప్పుకు అమర్చుకుంటే అందానికి అందమూ, ఆడంబరానికి ఆడంబరమూ!







# విటమిన్ 'డి' కచ్చితంగా కావాలండీ!



**రెండేళ్ల పాప తరచూ జబ్బు పడుతోంది... ఇరవై ఏళ్ల అబ్బాయికి ఉన్నట్టుండి జుట్టు ఊడిపోవడం మొదలైంది... అరగంట పనిచేసినా అలసటతో కూర్చుండిపోతుందో మహిళ... మందులు వేసుకున్నా అరవై ఏళ్ల పెద్దాయనకు బీపీ కంట్రోల్ కావట్లేదు... ఈ అనారోగ్యాలన్నింటికీ కారణం ఏంటని పరీక్షలు చేస్తే బయటపడిందేంటో తెలుసా? ప్రధానంగా 'విటమిన్ డి' లోపంతోనే ఆ సమస్యలన్నీ వచ్చాయని! వీళ్లకే కాదు, ఇలా మనదేశంలో 70 నుంచి 90 శాతం జనానికి ఈ సూర్యకాంతి విటమిన్ తగ్గిపోయి, ఆరోగ్యం పాడవుతోందట. మరి అలాంటప్పుడు ఈ 'డి విటమిన్' ఏంటో, దాని కథాకమామీషేంటో కచ్చితంగా తెలుసుకోవాల్సిందే కదా!**



'వెన్ ది సన్ షైన్స్, సో డజ్ యువర్ హెల్త్'... సూర్యరశ్మి వల్ల ఆరోగ్యం మెరుగవుతుందన్న ఈ మాట అక్షరాలా నిజమని చెబుతారు 'డి విటమిన్' గురించి తెలిసినవాళ్లు ఎవరైనా. ఎందుకంటే మన ఆరోగ్యానికి అవసరమైన డి విటమిన్ అందేది సూర్యకిరణాల నుంచే మరి! ఎండ ద్వారా మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఈ విటమిన్ శరీర జీవక్రియలకు అవసరమైన పోషకాల్లో ప్రత్యేకమైనదయినా... చాలావరకూ దీన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ ఫలితమే వయసుతో సంబంధం లేకుండా పిల్లల నుంచి పెద్దల వరకూ దాపురిస్తున్న సవాలక్ష అనారోగ్యాలు. అసలు మన శరీరానికి డి విటమిన్ ఎంత అవసరం... దీని వల్ల లాభాలేంటీ... ఇది లేకపోతే జరిగే నష్టాలేంటీ... ఎలా ఇది శరీరానికి అందుతుంది... ఏ ఆహారం తినాలి... ఇలా సన్‌షైన్ విటమిన్‌కి సంబంధించిన పూర్తి విశేషాలే ఇవన్నీ!



## ఏంటీ 'డి' విటమిన్?

శరీరానికి అన్నిరకాల పోషకాలూ అందితేనే కదా ఆరోగ్యం. అందులో విటమిన్లూ, ప్రొటీన్లూ, మాంసకృత్తుల్లాంటి వెన్నీ ఉంటాయి. వాటిల్లో డి విటమిన్ పాత్ర అన్నింటికన్నా ముఖ్యమైంది. చర్మంపైన సూర్యరశ్మి పడటం వల్ల తయారయ్యే విటమిన్ డి... కాలేయానికీ, ఆ తర్వాత మూత్రపిండాలకీ వెళ్లి చురుకైన హార్మోన్‌గా మారుతుంది. ఇది ఎముకల ఆరోగ్యానికీ, వ్యాధినిరోధక శక్తి పెరగడానికీ ఎంతో అవసరం. ఇంకా కండరాలూ, మెదడు కణాల పనితీరూ దీనిపైనే ఆధారపడి ఉంటుంది. బీపీ నియంత్రణలో ఉపయోగపడుతూనే, ఇన్సులిన్ ఉత్పత్తి సరిగా జరిగేలా చూస్తుంది ఇది. గుండె ఆరోగ్యానికీ దోహదపడుతుంది. మూడ్ స్వింగ్స్, ఆందోళన లాంటి మానసిక సమస్యల్ని తగ్గించడానికి కూడా డి విటమిన్ కావాల్సిందే. కొన్నిరకాల క్యాన్సర్లనూ ఇది దరిచేరనివ్వదు. అంతేనా... ఆహారపదార్థాల నుంచి కాల్షియం, ఫాస్ఫరస్‌లను శరీరం గ్రహించడానికీ ఇదే కారణం. ఇలా ఎన్నో రకాలుగా సాయపడుతున్న డి విటమిన్ లేకపోతే జరిగే నష్టం అంతా ఇంతా కాదు! అలసట, నొప్పులు మొదలు గుండె జబ్బుల వరకూ డి విటమిన్ లోపం రకరకాల అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. మనదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగానూ కొన్ని కోట్ల మంది దీని లోపం వల్లే ఎన్నో రోగాల బారిన పడుతున్నారంటే అతిశయోక్తి కాదు. పుట్టబోయే బిడ్డ దగ్గర్నుంచీ పండు వృద్ధుల వరకూ అందరికీ అత్యవసరమైందీ విటమిన్. గర్భంతో ఉన్న తల్లికి విటమిన్ డి లోపం ఉంటే, పుట్టే పిల్లలకూ ఆ లోపం ఉండే అవకాశం ఉంది. చిన్నారుల ఎముకలూ, కండరాలూ బలహీన పడి, దాని ప్రభావం జీవిత కాలం ఉంటుందట. పెద్దవాళ్లలో పేగు, జీర్ణ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఎముకలు పెళుసు బారుతాయి. హార్మోన్ల అసమతుల్యత, డిప్రెషన్, మతిమరపు వ్యాధులు, బరువు పెరగడం... ఇలా ఒకటా రెండా, నెమ్మదిగా ఆరోగ్యం మొత్తం అతలాకుతలం అవుతుంది.




## మరి ఏం చేయాలి...

డి విటమిన్‌కు ప్రధానమైన సోర్స్ కచ్చితంగా సూర్యుడే! సూర్యరశ్మిలోని అతినీలలోహిత కిరణాలు చర్మంలోని కొలెస్ట్రాల్‌తో కలిస్తే డి విటమిన్ తయారవుతుంది. 'మరి మన దగ్గర ఎండ ఎక్కువగానే ఉంటుందీ, పైగా రోజూ ఏదో ఒక పని మీద బయట తిరుగుతూనే ఉంటాం కదా, అయినా ఈ విటమిన్ లోపం ఎందుకు వస్తోందీ' అంటారేమో... ఎందుకంటే ఎండ నేరుగా మనల్ని తాకకపోవడం వల్లే వస్తుంది సమస్యంతా. ఆరుబయట గడిపేలా ఇదివరకటి పరిస్థితులు లేవు. ముఖ్యంగా పట్టణాల్లో జీవనశైలి పూర్తిగా మారిపోయింది. అందుకు తగ్గట్టు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చాలు, శరీరానికి తగినంత డి విటమిన్ అందుతుంది. పొద్దున పూట తొమ్మిది గంటల్లోపు వచ్చే ఎండ నుంచే డి విటమిన్ అందుతుందని అనుకుంటాం కానీ నిజానికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య ఇది మనకు పుష్కలంగా లభిస్తుంది. ఈ సమయంలో 15 నుంచి 30 నిమిషాల వరకూ ఎండ మన శరీరానికి తగిలితే సరిపోతుంది.

ఒంటిని పూర్తిగా కప్పే దుస్తులు వేసుకుంటే, మన చర్మానికి సూర్యరశ్మి అస్సలు తగలదు. సన్‌స్క్రీన్ లోషన్ రాసుకున్నా విటమిన్ డి అంతగా తయారవ్వదు. కాబట్టి, ఎండ కోసం బయటకు వెళ్లినప్పుడు ఆ విషయాల్ని దృష్టిలో పెట్టుకోవాలి. బస్సులూ, కార్లలో వెళుతున్నప్పుడూ, ఇంట్లో కిటికీల నుంచి అద్దాల మీదుగా సూర్యరశ్మి ఒంటి మీద పడటం పెద్దగా ఉపయోగపడదన్న సంగతీ గుర్తుంచుకోవాలి. హానికర యూవీ కిరణాలను చర్మంలోని వర్ణద్రవ్యం (మెలనిన్) అడ్డుకుంటుంది. అందుకే ముదురు రంగు చర్మం ఉన్నవాళ్లు ఇంకాస్త ఎక్కువసేపు ఎండలో ఉండటం మంచిది. రోజంతా పిల్లల్ని ఇంట్లోనే ఉంచకుండా ఆరుబయటా ఆడనివ్వాలి. పెద్దవాళ్లు కూడా వీలు కుదుర్చుకుని మరీ, స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూనో, వాకింగ్ చేస్తూనో ఎండలో గడపాలి.

# ఇషాన్ కిషన్‌ను హైదరాబాద్ తర్వాతి సీజన్‌కు రిటైన్ చేసుకుంటుంది : టామ్ మూడీ

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య శుక్రవారం లఖ్‌నవూ వేదికగా మ్యాచ్ జరిగింది. ఈ పోరులో హైదరాబాద్ జట్టు 42 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 20 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఛేదనలో 189 పరుగులకే చేతులెత్తేసింది. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 48 బంతుల్లో 98* పరుగులు చేశాడు. ఇలా కీలక ఇన్నింగ్స్ ఆడి, హైదరాబాద్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో టీమ్ మాజీ కోచ్ టామ్ మూడీ ఇషాన్ కిషన్‌ను ప్రశంసల్లో ముంచెత్తాడు. 'ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌కు ముందు తీవ్ర ఒత్తిడితో ఉండి ఉంటాడు. ఈ సీజన్‌లోనూ ఇప్పటి వరకు సరిగా ఆడలేదు. కానీ ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో ఎంతో ధైర్యంతో, అద్భుతంగా ఆడాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. దూకుడుగా బ్యాటింగ్ చేసి, జట్టు భారీ స్కోర్ సాధించేందుకు కృషి చేశాడు. నాకు తెలిసినంత వరకు వచ్చే సీజన్‌లోనూ ఇషాన్ కిషన్‌ను హైదరాబాద్ యాజమాన్యం కచ్చితంగా రిటైన్ చేసుకుంటుంది' అని టామ్ మూడీ తన అభిప్రాయం



మిగిలి ఉంది. బెంగళూరు జట్టు మే 27న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది.

## మలేసియా మాస్టర్స్‌లో అదరగొడుతున్న శ్రీకాంత్.. ఆరేళ్ల తర్వాత ఓ టోర్నీలో ఫైనల్‌కు



మలేసియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్, తెలుగు కుర్రాడు కిదాంబి శ్రీకాంత్‌కు ఎదురులేకుండా పోయింది. కొంతకాలంగా ఫామ్ లేమితో తడబడిన అతను ఈ టోర్నీలో మాత్రం సత్తాచాటుతున్నాడు. వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకెళ్లాడు. శనివారం జరిగిన మెన్స్ సింగిల్స్ సెమీస్‌లో జపాన్ ప్లేయర్ యుషి టనాకాను 1821, 22 24 తేడాతో శ్రీకాంత్ మట్టికరిపించాడు. 49 నిమిషాలపాటు మ్యాచ్ నువ్వానేనా అన్నట్టు సాగింది. శ్రీకాంత్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి సవాల్ ఎదురైంది. తొలి గేమ్‌లో చాలా భాగం వరకు జపాన్ ఆటగాడే ఆధిపత్యం ప్రదర్శించాడు. కానీ, 1616తో స్కోరును సమం చేసిన శ్రీకాంత్ ఆ తర్వాత వరుస పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను దక్కించుకున్నాడు. ఇక, రెండో గేములోనూ మొదట సరైన ఆరంభం దక్కలేదు. ఒక దశలో 93తో వెనుకబడ్డాడు. అక్కడి నుంచి పుంజుకున్న శ్రీకాంత్ ప్రత్యర్థిని నిలువరిస్తూ వచ్చాడు. ఎలాంటి తప్పిదాలకు తావు ఇవ్వకుండా ప్రత్యర్థిపైనే తీవ్ర ఒత్తిడి పెంచాడు. దీంతో రెండు గేముల్లోనే మ్యాచ్ శ్రీకాంత్ సొంతమైంది. ఆరేళ్ల తర్వాత శ్రీకాంత్ ఓ టోర్నీలో ఫైనల్‌కు చేరాడు. అతను చివరిసారిగా 2019లో ఇండియా ఓపెన్‌లో టైటిల్ పోరు ఆడాడు. 2017లో చివరి సారిగా ఓ టైటిల్ గెలిచాడు. మలేసియా మాస్టర్స్‌లో జోరు మీద ఉన్న శ్రీకాంత్ 8 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించాలని చూస్తున్నాడు. ఆదివారం ఫైనల్‌లో చైనా ప్లేయర్ లీ షిఫెంగ్‌ను ఎదుర్కొనున్నాడు.

# సినిమా

## ప్రభాస్ మామూలోడు కాదు

'పట్టం పోల్' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన కోలీవుడ్ బ్యూటీ మాళవిక మోహనన్. సూపర్ స్టార్ రజినీకాంత్ సరసన నటించిన 'పేట'తో ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. గతేడాది రిలీజ్‌అయ్యిన 'తంగలాన్' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం ఈఅమ్మడు ప్రభాస్'ది రాజాసాబ్' మూవీతోపాటు యుద్ధ, హృదయ పూర్వం, సర్దార్ 2 వంటి మూవీల్లో నటిస్తోంది. త్వరలోనే ఈ మూడు ప్రాజెక్ట్స్ ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇక ఈ భామ ఒకవైపు షూటింగ్స్‌లో పాల్గొంటూనే.. మరోవైపు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటుంది. ఆస్క్ మాళవిక అంటూ నెటిజన్ల ప్రశ్నలకు సమాధానం ఇస్తుంటుంది. ఈక్రమంలో రీసెంట్‌గా తన ట్విట్టర్ ఫాలోవర్లతో ముచ్చటించింది మాళవిక. 'ప్రభాస్‌ని కలవక ముందు ఆయన చాలా సైలెంట్, రిజర్వ్ గా ఉంటారని అనుకున్నాను. ఆయన ఇంటర్వ్యూలు, స్టేజ్ మీద ఉండే తీరు, బయట కనిపించిన విధానంతోనూ చాలా ఇంట్రోవర్ట్ అనుకున్నాను.. కానీ ఆయన చాలా సరదా మనిషి.. అద్భుతమైన మాటకారి. ఎన్నో ముచ్చట్లు చెబుతుంటారు. ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టదు. చాలా కూల్‌గా ఉంటాడు.. ఫన్ చేస్తుంటాడు.. హ్యాంగ్ అవుట్ అవ్వడానికి మంచి పర్సన్.. ఆయన చుట్టూ ఉంటే.. ఒక్క డల్ మూమెంట్ కూడా ఉండదు. సెట్‌లోకి అడుగుపెట్టిన తర్వాత నా ఆలోచన తప్పని అర్థమైంది' అంటూ అని మాళవిక చెప్పుకొచ్చింది. ఇక మారుతి తెరకెక్కిస్తోన్న 'ది రాజాసాబ్' సినిమాలో ప్రభాస్ సరసన మాళవికతో పాటు నిధి, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. తమన్ మ్యూజిక్ అందిస్తున్నాడు.

టాకీస్





## హిట్ 3 ఓటీటీ స్ట్రీమింగ్ డేట్‌ఫిక్స్



నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేశ్ కొలను తెరకెక్కించిన యాక్షన్ థ్రిల్లర్ 'హిట్ 3'. శ్రీనిధి శెట్టి హీరోయిన్. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ ఇవ్వగా.. అడివి శేష్, కార్తీ, రావు రమేశ్, సూర్య శ్రీనివాస్, అదిల్ పాలా కీలక పాత్రల్లో నటించారు. దీనిని వాల్ పోస్టర్ సినిమా, యునాన్మిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ప్రశాంతి త్రిపిర్నేని నిర్మించాడు. మే 1న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ అందర్నీ ఎంతగానో మెప్పించింది. ఈ చిత్రం నాని కెరీర్‌లోనే రికార్డు ఓపెనింగ్స్ ని అందుకుంది. ఇలా థియేటర్స్ లో అదరగొట్టిన 'హిట్ 3' ఇప్పుడు ఓటీటీ లోకి వచ్చేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మే 29 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇందుకోసం రూ. 50 కోట్లకు పైగానే చిత్ర బృందానికి చెల్లించినట్లు సమాచారం.



## విడుదలకు నోచుకోని ముకుల్‌దేవ్ ఫస్ట్ మూవీ..

*** రూ.75వేలు ఇచ్చిన జయాబచ్చన్**

హిందీ, తెలుగు సినిమాల్లో కీలక పాత్రలు పోషించి మెప్పించిన నటుడు ముకుల్‌దేవ్. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం రాత్రి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ముకల్ దేవ్ కెరీర్‌లో జరిగిన ఆసక్తికర విషయాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. బుల్లితెరపై ప్రేక్షకులను అలరించి ఆ తర్వాత వెండితెరపై తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు ముకుల్. మహేశ్‌భట్ 'దస్తక్'తో వెండితెరకు పరిచయం అయ్యారు. అయితే, అంతకుముందే టెలివిజన్ వేదిక వివిధ షోలను చేస్తున్న క్రమంలో ఆయన కథానాయకుడిగా ఓ సినిమాలో నటించారు. అమితాబ్ బచ్చన్ నిర్మాణ సంస్థ ఏబీసీఎల్ దీనిని నిర్మించింది. 'నామ్ క్యా హై' అనే టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రం విడుదలకు నోచుకోలేదు. గతంలో ముకుల్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ఆయనే స్వయంగా పంచుకున్నారు. 'నామ్ క్యా హై' విడుదలకు ముందు ఏబీసీఎల్‌ను ఆర్థిక కష్టాలు చుట్టుముట్టడంతో ఆ విడుదల ఆగిపోయినట్లు చెప్పారు. ''నేను అమితాబ్ బచ్చన్ సర్ ప్రొడక్షన్ హౌస్ ద్వారానే వెండితెరకు పరిచయం కావాల్సి ఉంది. సినిమా షూటింగ్ కూడా పూర్తయింది. అయితే, విడుదల కాలేదు. ఏబీసీఎల్ ఆర్థికంగా కష్టాలు ఎదుర్కొంది. నేను నటించిన మూవీతో పాటు, ఆ కంపెనీ నిర్మించిన మరో రెండు, మూడు సినిమాలు కూడా విడుదల కాలేదు'' ''సినిమాల్లో మొదటి సంపాదన ఎవరికైనా ప్రత్యేకమే. 'నామ్ క్యా హై' మూవీకి నా పారితోషికం రూ.75వేలు. సినిమాకు సంతకం చేసేటప్పుడు ఏబీసీఎల్ ఫిల్మ్ సంస్థ నుంచి జయా బచ్చన్ ఆ మొత్తాన్ని నాకు ఇచ్చారు. 'మేమిప్పుడు మూడు సినిమాలు చేస్తున్నాం. అందులో ఒక మూవీ నీతో తీస్తాం. అయితే, ఈ మూడింటిలో నువ్వు ఎందులో నటిస్తావో ఆ సమాచారం మాత్రం నాకు తెలియదు' అని జయాబచ్చన్ చెప్పారు. తొలిసారి ఆమె నాకు ఫోన్ చేసి, మూవీ అవకాశం గురించి చెప్పినప్పుడు నేను నమ్మలేదు. ఎవరో ఆటపట్టిస్తున్నారనుకున్నా. ఆ తర్వాత ఆమేనని నిర్ధారించుకున్న తర్వాత వెళ్లి కలిశా'' అని ముకుల్ చెప్పుకొచ్చారు.



## ఆయన్ని నేనెప్పుడూ అలా చూడలే

బాలీవుడ్‌యంగ్‌బ్యూటీ జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్ కీలక పాత్రల్లో నటించిన మూవీ 'హోమ్‌బౌండ్'. నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వంలో సామాజిక, రాజకీయ నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఇటీవలే ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించగా.. 9 నిమిషాల పాటు స్టాండింగ్ ఒవేషన్ దక్కించుకుంది. లేటెస్టుగా ముంబైకి చేరుకున్న జాన్వీ.. కేన్స్ విశేషాలను మీడియాతో పంచుకుంది. 'హోమ్‌బౌండ్' నాకెంతో ప్రత్యేకమైన సినిమా. 'కేన్స్'లో ప్రీమియర్ పూర్తయ్యే సమయానికి హాల్‌లో ఉన్న వారందరూ ఎమోషనల్‌అయ్యారు. దూరం నుంచి మా నాన్నను చూశా. ఎంతో బాధగా కనిపించారు. నాకు తెలిసి ఈ మధ్యకాలంలో ఆయన్ని నేనెప్పుడూ అలా చూడలేదు. నా సిస్టర్ ఖుషి పరిస్థితి కూడా సేమ్. ఆ టైంలో నేను వారి వద్దకు వెళ్తే.. తప్పకుండా నన్ను పట్టుకుని ఏడ్చేస్తారనిపించింది. ఇంత పెద్ద హాల్‌లో అంతమందితో కలిసి చూస్తుంటే నాక్కూడా కన్నీళ్లు వచ్చేశాయి. దర్శకుడు నీరజ్ ఘయ్వాన్ కూడా 'ఇత్నా క్యో రో రహీ హై? (ఎందుకు అంతగా ఏడుస్తున్నావు?) అని నన్ను అడిగాడు. ఈమూవీ ప్రీమియర్‌ను నేను లైఫ్‌టైం గుర్తుపెట్టుకుంటా' అని జాన్వీకపూర్ చెప్పుకొచ్చింది.



”

2025 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ నుండి అలియా తాజా ఫోటోలు వైరల్ అయ్యాయి, ముఖ్యంగా ఆమె ఇటీవలి రెడ్ కార్పెట్ లుక్ గూచీ చీరలో అందంగా కనిపించింది